TIMES OF VARTHA (17-06-24)_times of varha main (13-2).qxd 6/17/2024 6:07 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 17 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 334 | పేజీలు 06 | వెల : 6/-


# త్యాగానికి ప్రతీక బక్రీద్



**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రవక్తల అంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని సిఎం అభిప్రాయపడ్డారు.

**ముస్లింలకు కేసీఆర్ బక్రీద్ శుభాకాంక్షలు..**

త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

- మాజీ విద్యుత్ శాఖమంత్రి జగదీష్ రెడ్డి అసెంబ్లీలో కోరిన మేరకే న్యాయ విచారణ
- విచారణకు హాజరు కాకపోతే న్యాయవ్యవస్థ చూసుకుంటుంది
- కక్ష సాధింపు అంటే అవగాహన రాహిత్యమే
- బోనకల్ మండలంలో డిప్యూటీ సీఎం భట్టి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

విద్యుత్ సమస్య వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేరని రాష్ట్రంలో కొన్నిచోట్ల వింటున్నాం.. వీటికి శాశ్వత పరిష్కారం చూపేందుకు గ్రామసభలు నిర్వహించాలని నిర్ణయించినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ఎవరికి, ఏ ప్రాంతంలోనైనా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు 1912 నెంబర్ కు ఉచితంగా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. కాల్ సెంటర్ కు ఫిర్యాదు అందిన వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. ఫిర్యాదులు అన్ని ఆన్లైన్లో లో రికార్డు అయి ఉంటాయని వివరించారు. ఎవరికైనా ఆరోగ్య సమస్య వచ్చినప్పుడు 108 అంబులెన్స్ కు ఏ విధంగా అయితే ఫోన్ చేస్తారో, విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 ఫోన్ చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. విద్యుత్ రంగ పరిస్థితిపై మా ప్రభుత్వం ఏర్పడగానే అసెంబ్లీలో వాస్తవ పరిస్థితులను శ్వేత పత్రం ద్వారా చర్చకు పెట్టాం. సభలోని సభ్యులంతా విద్యుత్ అంశంపై మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి నష్టం జరిగిందని కొందరు సభ్యులు తెలిపారు. సభలో పాల్గొన్న మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి లేచి విద్యుత్తు కొనుగోలు అంశంపై న్యాయవిచారణ జరపాలని పదే.. పదే కోరారు. వెంటనే సభా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి పారదర్శకత ఉండేందుకు న్యాయ విచారణకు ఆదేశిస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాలన్నీ అసెంబ్లీలో రికార్డు అయి ఉన్నాయి, ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు అని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేస్తున్నారని ఎవరైనా మాట్లాడితే వారిది అవగాహన రాహిత్యంగా భావిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. న్యాయవిచారణ జరగాలని నాటి విద్యుత్ శాఖ మంత్రి కోరగా, ఆ పార్టీ నేతలే కక్ష సాధింపు ధోరణి అంటున్నారు.. వారి వారికే కక్ష సాధింపులు ఉన్నాయేమో, ఎవరికి తెలుసని డిప్యూటీ సీఎం అన్నారు. ఇందిరా గాంధీ లాంటి మహానేతలే విచారణ కమిషన్ల ముందు హాజరయ్యారని గుర్తు చేశారు. జ్యూడిషియల్ విచారణకు రామని ఎవరైనా అంటే వారి గురించి న్యాయవ్యవస్థ చూసుకుంటుందని తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి అనుభవం కలిగిన వారు అని తెలిపారు. విచారణకు హాజరుకాము, నేను చెప్పిందే వేదం, శాసనం అంటే వారికి న్యాయ వ్యవస్థ పై నమ్మకం లేదని భావిస్తున్నట్టు

మిగతా 6లో..

# గనులు వేలం వేస్తారా.. వేయమంటారా?



- 30లోగా గనులు వేలం వేయండి..
- కనీసం ఆరు బ్లాకులకైనా ఆక్షన్ నిర్వహించండి
- తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర గనుల శాఖ లేఖ
- ఖనిజాల వారీగా రాష్ట్రానికి వివరాల అందజేత
- తొమ్మిదేళ్లుగా ఒక్క బ్లాక్‌కూ వేలం

న్యూఢిల్లీ : తెలంగాణలోని ఖనిజ గనులపై కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ నెల 30వ తేదీలోపు ఖనిజ గనులకు వేలం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ సూచించింది. గడిచిన తొమ్మిదేళ్లలో ఒక్క మినరల్ బ్లాక్‌కు కూడా తెలంగాణ ప్రభుత్వం వేలం నిర్వహించని విషయాన్ని గుర్తుచేస్తూ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ నెలాఖరులోగా కనీసం ఆరు బ్లాకులకైనా వేలం నిర్వహించాలని, లేదంటే తామే ఆ ప్రక్రియను పూర్తిచేయాల్సి వస్తుందని తెలిపింది. శనివారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణలోని గనులపై చర్చించినట్టు తెలిసింది. సుదీర్ఘ కాలంగా తెలంగాణలోని మైనింగ్ బ్లాక్‌లను వేలం వేయక పోవడం, దీనికి సంబంధించిన కారణాలు, అడ్డంకులు, గత ప్రభుత్వాల తీరు తదితర అంశాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు లేఖలు రాసినా స్పందించలేదని అధికారులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా గనుల వేలంపై రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి కేంద్రం లేఖ రాసినట్లు సమాచారం. తెలంగాణలోని మొత్తం 11 బ్లాకుల జియలాజికల్ నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పంపినట్టు తెలిసింది. ఇందులో ఐదు ఇనుప ఖనిజం బ్లాక్‌లు, ఐదు సున్నపురాయి బ్లాక్‌లు, ఒక మాంగనీస్ బ్లాక్ ఉన్నాయి. ఈ 11 బ్లాకుల్లో కనీసం ఆరు బ్లాకులను ఈ నెల చివరి నాటికి వేలం వేయాలని కేంద్ర ప్రభుత్వం తన లేఖలో పేర్కొన్నట్టు సమాచారం. అయితే, ఇప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఈ వేలం ప్రక్రియను తామే నిర్వహిస్తామని కేంద్రం స్పష్టం చేసినట్టు తెలిసింది. మినరల్ బ్లాకుల వేలం ప్రక్రియ 2015లో ప్రారంభమైంది. అయితే 2021లో నిబంధనలను సవరించారు. వీటి ప్రకారం గనులను నిర్దిష్ట గడువులోగా వేలం వేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైతే, ఆ బ్లాకులను విక్రయించే అధికారం కేంద్రానికి సంక్రమిస్తుంది. మైనింగ్ యాక్ట్ (వేలం విధానం) అమలులోకి వచ్చిన నాటి నుంచి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 354 ప్రధానమైన ఖనిజ బ్లాకులను వేలం వేశారు. ఇందులో 48 మినరల్ బ్లాక్‌లలో ఉత్పత్తి ప్రారంభమైందని, ఈ వేలం ప్రక్రియతో రాష్ట్రాల ఆదాయం గణనీయంగా పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. అయితే ఈ బ్లాక్‌ల వేలానికి సంబంధించి కేంద్రం ప్రవేశపెట్టిన విధానాలు సరిగా లేవన్న ఉద్దేశంతోనే గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం నిర్వహించలేదని తెలుస్తోంది. కాగా, తెలంగాణలో మేజర్, మైనర్ మినరల్ బ్లాకులను వేలం పద్ధతిలో తామే కేటాయించాలని కేంద్ర గనుల శాఖ భావిస్తున్నట్లు

# 'బ్లాక్ బాక్స్'గా ఈవీఎంలు



- వీటిని పరిశీలించే అనుమతి ఎవరికీ ఉండదు
- భారత ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ఆందోళనలు
- కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ట్వీట్
- ఈవీఎంలపై ఎలన్ మస్క్ ట్వీట్ ట్యాగ్

న్యూఢిల్లీ : భారత్‌లో ఈవీఎంలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ చేశాడు. ఈవీఎంలను బ్లాక్ బాక్స్‌తో పోల్చారు. వీటిని పరిశీలించటానికి ఎవరికీ అనుమతి ఉండదని పేర్కొన్నారు. భారత ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతపై ఆందోళనలు తలెత్తుతున్నాయని ఆయన నొక్కి చెప్పారు. సంస్థలలో జవాబుదారీతనం లోపించినపుడు ప్రజాస్వామ్యం బూటకమనీ, మోసానికి గురవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ఆయన ట్వీట్ చేశారు. ముంబయి నార్త్ నుంచి 48 ఓట్ల తేడాతో విజయం సాధించిన శివసేన అభ్యర్థి

# గంగా నదిలో బోటు మునక..



## ఆరుగురు గల్లంతు

హైదరాబాద్ :

బీహార్ రాజధాని పాట్నాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. 17 మంది భక్తులతో వెళుతున్న పడవ గంగానదిలో మునిగిపోయింది. దీంతో 11 మంది ఈదుతూ ఒడ్డుకు చేరుకోగా.. ఆరుగురు నదిలో గల్లంతయ్యారని అధికారులు చెప్పారు. ఆదివారం ఉదయం జరిగిందీ దారుణం. పాట్నాకు సమీపంలోని బాఢ్ గ్రామం గంగానది ఒడ్డున ఉంది. గంగా దసరా పండుగ సందర్భంగా ఆదివారం పెద్ద సంఖ్యలో నదీ తీరానికి వచ్చారు. నదీ స్నానం చేసి అవతలి ఒడ్డుకు వెళ్లేందుకు పడవ ఎక్కారు. నది మధ్యలోకి వెళ్లిన తర్వాత పడవ మునిగిపోయింది. దీంతో భక్తులంతా నీళ్లలో పడగా.. పదకొండు మంది ఈదుతూ ఒడ్డుకు చేరుకున్నారు. మిగతా వారు నీళ్లలో మునిగిపోయారని అధికారులు చెప్పారు. ప్రమాద సమయంలో పడవలో మొత్తం 17 మంది ఉన్నారని వివరించారు. నదిలో పడవ మునిగిపోయిందనే సమాచారం అందుకున్న వెంటనే ఎస్ డీఆర్ఎఫ్ టీమ్ అక్కడికి చేరుకుంది. నదిలో మునిగిపోయిన ఆరుగురు భక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. కాగా, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. నదిలో మునిగిపోయిన పడవలో దాదాపు 25 మంది వరకు ఎక్కారు. పడవ సామర్థ్యం కన్నా ఎక్కువ మంది ఎక్కడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని, ఇప్పటి వరకూ ఎలాంటి ఫలితం కనిపించలేదని అధికారులు చెప్పారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
17-06-2023


## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

మాక్లూర్ ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్తుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1997 -98 బ్యాచ్ కు చెందిన మాక్లూర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అందరుకలిసి,ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయసమ్మేళనం,తమకుటుంబ సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. ఒకరినొకరు కుశలప్రశ్నలు వేసుకొని బాగోగులు తెలుసు కొన్నారు. చిన్న నాటి జ్ఞాపగాలను నెమరు వేసుకొన్నారు.తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించి పాదాబివందనం చేశారు.ఈ సందర్భంగా గురువులు, ఎవరేమి చేస్తున్నానని తెలుసుకొని,మీరుకూడ మీ పిల్లలను,వారి అభిరుచులకు తగ్గట్టు మంచి చదువులు చదివించి, ఉన్నత స్థాయిలో నిల పెట్టాలని దీవించారు.కార్యక్రమంలో విద్యార్థులు టి.శంకర్ గౌడ్,బి.సాయిలు,జమీల్ ,రాజ్ కుమార్, వాసు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా ఉంటా

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి నేత ఈటల రాజేందర్ హయత్ నగర్ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా హయత్ నగర్ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో హయత్ నగర్ లోని ఎస్ వి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం కృతజ్ఞత సభను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ అఖండ భారీ మెజారిటీతో తనను పార్లమెంటుకు పంపడంలో భాగస్వామ్యులైన హయత్ నగర్ డివిజన్ ప్రజానీకానికి గెలుపే లక్ష్యంగా పనిచేసిన హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులకు,కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనను గెలిపించిన ప్రజలకు నాయకుడిలా కాదు ప్రజా సేవకుడిగా పని చేస్తా అని ఈటల అన్నారు, తనకున్న అనుభవంతో మల్కాజ్గిరి పార్లమెంట్ సెగ్మెంట్ ను తెలంగాణ రాష్టానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై కొట్లాడానికైనా, సిద్ధమని అన్నారు,హయత్ నగర్ డివిజన్ లోని ప్రతి కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి ద్వారా తనకు సమాచారం ఇవ్వవలసిందిగా కాలనీ వాసులకు వారు తెలిపారు.హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ఈ సమావేశానికి విచ్చేసిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మొన్నటి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపీ గా ఈటల రాజేందర్ ను అత్యంత భారీ మెజారిటీ ఇచ్చిన సందర్బంగా వారు హయత్ నగర్ వాసులందరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ సహాయంతో హయత్ నగర్ డివిజన్ ను మరింత శరవేగంగా అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని సభాముఖంగా వారు కాలనీ వాసులకి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,ఎల్బీనగర్ కన్వీనర్ కోట రవీందర, బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు సంఫీ అశోక్,గోవింద చారి,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్యాశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసమౌలిక సౌకర్యాలు లేవని, వివిధ విభాగల్లో సరిపడా వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని, అత్యవసర సమయంలో రోగులు జిల్లా సివిల్ ఆసుపత్రిలో సరైన మౌలిక సౌకర్యాలు, వైద్యులు లేక హైదరాబాద్ కి రావలసిన పరిస్థితి ఉందని, తక్షణమే సివిల్ ఆసుపత్రిలో ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించి వివిధ విభాగల్లో వెంటనే వైద్యులను నియమించాలని కోరారు. అదేవిధంగా ఆసుపత్రి అభివృద్ధికి సరిపడా నిధులు కూడా విడుదల చేయాలనీ వినతిపత్రం ద్వారా ప్రతిపాదించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్‌కు అవార్డ్‌ల పంట

### ఉత్తమ అధ్యక్షునిగా రోటేరియన్ భూలోకం విజయ్ కాంత్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ క్లబ్ కు అవార్డుల పంట పండింది.రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్ఫరెన్స్ 2023-24 అవార్డుల మహోత్సవం శంకరాభరణం కార్యక్రమం భద్రాచలంలో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రోటరీ క్లబ్స్ హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోటరీ అధ్యక్షులలో రెండవ ఉత్తమ అధ్యక్షునిగా రొటేరియన్ భూలోకం విజయ్ కాంత్ రావ్ ఎంపికయ్యారు. నిజామాబాద్ లో చేసిన పర్యావరణం, ఆరోగ్య శిబిరాలు, సామాజిక రంగం, విద్యారంగం ఇలా వివిధ అంశాలపై చేసిన కృషికి ఉత్తమ అవార్డ్స్ ముఖ్య అతిథి డిస్ట్రిక్ట్ గవర్నర్ బుషిరెడ్డి శంకర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విజయ్ కాంత్ మాట్లాడుతూ తాము చేసిన సేవలను గుర్తించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, మాకు ఈ సంవత్సరం సహకరించిన రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ సభ్యులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టంట్ గవర్నర్ శ్రీనివాస్, నిజామాబాద్ రోటరీ క్లబ్ జెమ్స్ కార్యదర్శి బంగారి వీర బ్రహ్మ ఆర్మూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్వారీ గోపి కృష్ణ, కార్యదర్శి తులసి, ప్రవీణ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికోద్యమ నాయకులు అన్నాభావు సాఠే ఆశయాల కోసం ఉద్యమించాలి

### బహుజన లెఫ్ట్ పార్టీ - బిఎల్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్మిక ఉద్యమ నాయకులు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచన విధానాలను ప్రచారం చేసిన మహోన్నత వ్యక్తి అన్నాభావు సాఠే ఆశయాల సాధనకు కృషి చేయాలని బి ఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీ బైపాస్ పార్క్ వద్ద అన్నాభావు సాఠే స్మారక చిహ్నం జెండా ఆవిష్కరించారు.అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ చరిత్రలో ఉత్పత్తి జాతులైన బహుజన చరిత్రకారుల చరిత్ర మరుగున పడిపోతున్న నేపథ్యంలో ఆయా బహుజన శ్రామిక కులాల విద్యావంతులు చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు.ఆగస్టు 31న అన్నాభావు సాఠే జయంతి వరుకు జిల్లా కేంద్రంలో ఆ మహానీయుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిడిఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జి.శ్రీమాన్,అన్నాభావు సాఠే మాదిగ సంఘం జిల్లా, పట్టణ కమిటి నాయకులు సాయి కాంబ్లే,గంగాధర్ గాయక్వాడ్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆదివారం కలెక్టరేట్లో జిల్లా ఎస్పీ బాలస్వామి అడిషనల్ ఎస్పీ మహేందర్ తో కలసి రెవిన్యూ, పశు సంవర్ధక, మున్సిపల్, పంచాయతీ, ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెదక్ జిల్లా చాల ప్రశాంతవంతమైన ప్రాతం అని, మాత సామరస్యానికి చిహ్నం అని, ప్రతి పండుగను కుల మతాల అతీతంగా జరుపుకుంటారనీ, అదే సంస్కృతిని కొనసాగించి ప్రజలందరు శాంతిభ్రతలను కాపాడటానికి సహకరించాలని కోరారు.జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ విజయ శేఖర్ రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, తహసీల్దార్ మహేందర్ గౌడ్, పోలీస్, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరిని వదిలిపెట్టం.. ఐ జి రంగనాథ్ వార్నింగ్


### గోవుల రవణ నేపథ్యంలో మెదక్ లో ఘర్షణ



టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ పట్టణంలో కొందరి ఓవర్ యాక్షన్ వల్ల ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందన్నారు మల్టీజోన్ ఐజీ రంగనాథ్. గొడవలు, దాడులకు కారణమైన ఎవ్వరినీ వదిలిపెట్టమన్నారు.వర్గాలు, పార్టీలకు సంబంధం లేకుండా అందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. నిన్న జరిగిన ఇరువర్గాల ఘర్షణలో అమాయకులు నష్టపోయారన్నారు.ఇప్పటివరకు కొందరినీ అదుపులోకి తీసుకున్నాం.. బాధ్యులైన వారందరినీ అరెస్ట్ చేస్తామన్నారు ఐజీ రంగనాథ్. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులను పెట్టొద్దని సూచించారు. ఆదివారం జరిగే నల్లపోచమ్మ, సోమవారం జరిగే బక్రీద్ పండగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు మల్టీ జోన్ ఐజీ రంగనాథ్.

## సీ.ఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు లబ్ది



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

హస్తినపురం డివిజన్ పరిధిలోని నందనవనంలో నివాసం ఉంటున్న రమణి మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆపరేషన్‌కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి లక్ష రూపాయల ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త ఛాతిరి మధు సాగర్,రాకేష్ ఠాగూర్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



హైదరాబాద్ లోని నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి ని వారి స్వగృహంలో ఆదివారం సురేష్ షేట్కార్ జహీరాబాద్ ఎంపీ భారీ మెజారిటీ తో గెలుపొందిన సందర్బంగా మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి సన్మానించారు. ఈ సందర్బంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సురేష్ షేట్కార్ కి అభినదించారు. ఆయన వెంటమాజీ ఎంపీటీసీ అశోక్ తో పాటు తదితరులున్నారు.

## నేటి నుంచి నగదు భిక్షాటన నిలిపివేయాలి కేంద్రం ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బెగ్గర్స్ ఫ్రీ భారత్ ఉద్యమం బెంగుళూరు హుడా ప్రారంభించింది .ఇప్పుడు ఇది జాతీయ ఉద్యమం లా దేశం మొత్తానికి వేగంగా అభివృద్ధి వ్యాపిస్తోంది.బిచ్చగాళ్లకు (ఆహారం ం నీరుంబట్టలు) ఇవ్వండి. కానీ ఒక్క రూపాయి కూడా నగదు రూపంలో ఇవ్వకూడదు. బెంగుళూరు, ముంబయి, పూణే, హైదరాబాద్‌లో ఎలాంటి బిచ్చగాడికైనా నగదుఇవ్వకుండా భిన్నమైన ఉద్యమం మొదలైంది.ఈ ఉద్యమం సరైనదే.ఎవరైనా (ఆడ / మగ / వృద్ధ / వికలాంగ / పిల్లలు) అడుక్కుంటే డబ్బుకు బదులుగా (ఆహారం ం నీరు) ఇస్తాం, కాని వారు ఈ రోజు నుండి డబ్బు కోసం అడుక్కోరు.ఫలితంగా, అంతర్జాతీయ / జాతీయ స్థాయిలో రాష్ట్ర స్థాయిలో, 'బిచ్చగాళ్ల' ముఠాలు విడిపోతాయి . పిల్లల అపహరణ దానంతటదే ఆగిపోతుంది. ప్రారంభించండి పోస్ట్‌ను భాగస్వామ్యం చేయండి .దయచేసి బిచ్చగాడికి ఒక్క రూపాయి కూడా ఇవ్వకండి. మీకు అనిపిస్తే కారులో బిస్కెట్లు పెట్టుకోండి.కానీ నగదు చెల్లించవద్దు అని కేంద్ర ప్రభుత్వం సూచిస్తుంది. ఈ సూత్రాన్ని అందరూ పాటిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సహకరిస్తూ విజయవంతం చేయాలని వారు కోరుతున్నారు.

## 29న సిఐఎల్ వెల్ఫేర్ బోర్డు సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

కోల్ ఇండియా లిమిటెడ్(సిఐఎల్) వెల్ఫేర్ బోర్డ్ సమావేశం జూన్ 29న నిర్వహించడం జరుగుతుందని సిఐఎల్ యాజమాన్యం ప్రకటనలో తెలిపింది. వెస్ట్రన్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్, నాగ్ పూర్ లో జరిగే ఈ సమావేశానికి సిఐఎల్, దాని అనుబంధ కంపెనీల అధికారులు, సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొననున్నారు. యూనియన్ ప్రతినిధులలో బిఎంఎస్ నుండి టికేశ్వర్ సింగ్ రాథోడ్, ఏఐటియుసి నుండి అశోక్ యాదవ్, సిఐటియు నుండి పిఎస్ పాండే హెచ్ఎంఎస్ నుండి శంకర్ పిడి బెహెర లు హాజరుకానున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
17-06-2023


# మూడు తరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



### డాక్టర్లుగా, వివిధ శాఖల అధికారులుగా, ఉద్యోగులుగా, ప్రజా ప్రతినిధులుగా స్థిరపడ్డారు

### గ్రామ అభివృద్ధి కోసం కమిటీ ఏర్పాటు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కమ్మర్పల్లి మండలం ఉప్పులూరు ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఉప్పులూరు లోని చిన్నారెడ్డి ఫామ్ హౌస్ లో మూడు తరాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో గ్రామ పూర్వ విద్యార్థులైన వివిధ హోదాలలో పనిచేస్తున్న ప్రముఖులు పాల్గొన్నారు. ఇందులో ఉప్పులూరులో చదివి హైదరాబాద్ లోని సరోజినీ దేవి హాస్పిటల్లో పనిచేస్తున్న ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ వై. రామన్, మాజీ వ్యవసాయ విస్తీర్ణ అధికారి వై. విశ్వనాథం, మాజీ ఎమ్మార్వో, గవర్నర్ పేషీ అధికారి పి. ఎల్. గంగాధర్, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. తన్, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ వై. లక్ష్మణ్ తోపాటు గ్రామ ప్రముఖులు బద్దం చిన్నారెడ్డి, రమేష్ రెడ్డి, ఎన్. దయానద్, పి. లక్ష్మన్, ఎస్. దేవన్న, శ్రీనివాస్ గౌడ్, హనుమాన్లు గౌడ్, ఎస్. భుమేశ్వర్, ఏ. భూమేశ్వర్ గౌడ్, ఎం. శ్రీనివాస్ గౌడ్, పి. ప్రసాద్ తో పాటు 30 మంది వివిధ హోదాల్లో పనిచేసే వారు పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో 1960 నుంచి 1980 వరకు విద్యార్థి దశలో తమ అనుభవాలను, మధుర స్మృతులను గుర్తుచేసుకొని ఆనంద పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమ అనంతరం గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవడానికి కమిటీ ఏకగ్రీవంగా ఏర్పాటయింది. అధ్యక్షులుగా ఎన్. దయానద్, ఉపాధ్యక్షులుగా ఏ. శ్రీనివాస్ గౌడ్, కే. గంగాధర్, భూమేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మాసం శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా పి. లక్ష్మణ్, పి. అర్జున్, పసుపుల ప్రసాద్, కోశాధికారిగా హిమాముద్దీన్, బవి. రవి గౌడ్, సలహాదారులుగా పి. తన్, బద్ద రమేష్ రెడ్డి, అవారి రమేష్, డాక్టర్ రామన్, బి. శ్రీనివాస్ గౌడ్, ఎస్. భూమేశ్వర్, వై. ఏం. లోకనాథం, సాంబారి కిషన్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లుగా వై. విశ్వనాథం, హనుమాన్లు, పి. ఎల్. గంగాధర్, ఏ. హనుమాన్లు గౌడ్. వై. భూమేశ్వర్, ఎస్. దేవన్న, దేవుని వై. అంబరీష్, ఏ. నారాయణ గౌడ్, సి. హెచ్. వినోద్ లను ఎన్నుకున్నారు.


## మెదక్ లో బిజెపి బంద్ ప్రశాంతం..



**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

మె దక్ జిల్లా కేంద్రంలో బీజేపీ బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. గోవుల తరలింపు, జంతువధపై నిన్న రాత్రి మెదక్ టౌన్ లో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది.దీంతో ఇరు వర్గాలను పోలీసులు లాఠీ చార్జి చేసి చెదరగొట్టారు. ఈ గొడవ నేపథ్యంలో ఇవాళ మెదక్ పట్టణం బంద్ కు బీజేపీ నేతలు పిలుపునిచ్చారు. ప్రస్తుతం బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది.వర్తక, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఇక బంద్ నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు రంగంలోకి దిగారు. మెదక్ టౌన్ కు అదనపు బలగాలను తరలించి ప్రధాన కూడళ్లలో మోహరించారు. ఐజీ రంగనాథ్ స్వయంగా భద్రతను పర్యవేక్షించారు. ఎస్పీ బాల స్వామితో పాటు ఇతర పోలీస్ అధికారులు శాంతి భద్రతల పరిరక్షణ లో ఉన్నారు. ఎక్కడికక్కడ పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం మెదక్ జిల్లా కేంద్రం పూర్తిగా పోలీస్ దిగ్బంధంలో ఉంది. పలువురు బీజేపీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు..

## తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్ అన్‌మ్యాన్డ్ కార్మికుల సమస్యలపై డిప్యూటీ సీఎంకు వినతిపత్రం



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలోని ఉప ముఖ్యమంత్రివర్యులు పర్యటనలో భాగంగా విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అన్ మ్యాండ్ కార్మికులు తమకున్న సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు ఎన్పీడీసీఎల్ కంపెనీలో 2013 అనగా 10 సంవత్సరాలుగా 1600 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు పనిచేయుచున్నారు ఇందులో విద్యుత్ ప్రమాదంలో 60 మంది అన్ మ్యాన్డ్ కార్మికులు చనిపోవడం జరిగింది మాకు ఎటువంటి న్యాయం జరగలేదని మేము విద్యుత్ శాఖలో అతి తక్కువ వేతనంతో నిత్యం అనునిత్యం ప్రమాదపు అంచుల్లో పనిచేస్తున్నామని మాలో ఎంతోమంది విద్యుత్ సంస్థ విధులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారు కొందరైతే అంగవైకల్యం చెంది దిక్కులేని దీన పరిస్థితిలో ఉన్నారు చాలీచాలని వేతనాలతో మా కుటుంబాన్ని పోషించుకుంటూ డిపార్ట్మెంట్ ఇచ్చే 13,734 రూపాయలల్లో కాంట్రాక్ట్ కమిషన్ ఈపీఎఫ్ ఈఎస్ఐ కటింగ్లు పోగా మిగిలిన వేతనంతో ఒక పూట తిని మరొక పూట పస్తులు ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాము మమ్మల్ని విద్యుత్ సంస్థ పర్మినెంట్ ఉద్యోగులకు గుర్తిస్తారు అనే చిన్న ఆశతో విరామం లేకుండా పనిచేస్తున్నామని గత ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎస్పీడీసీఎల్ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేశారు వారితోపాటు మాలాగే కరెంట్ పోల్ ఎక్కి పనిచేసే కటర్లు కూడా ఆర్టిజన్లలో గుర్తించారు ఇదే రాష్ట్రంలో ఉన్న మరొక కంపెనీ ఎన్పీడీసీఎల్ లో కరెంట్ పోల్ ఎక్కి పనిచేస్తున్న మమ్మల్ని మాత్రం ఆర్టిజన్గా గుర్తించలేదు ఇది న్యాయమేనా ఒక రాష్ట్రంలో పనిచేస్తూ ఒకే పని చేస్తున్న ఒకే కంపెనీలో ఒకలాగా మరో కంపెనీలో మరోక లాగా చూస్తున్నారు ఇది ఎంతవరకు సమంజసం కాదని కార్మికులుగా పనిచేస్తున్న మహా పరిస్థితి గ్రహించి మమ్మల్ని కూడా ఆర్టిజన్ గుర్తించాలని కోరారు. ఈ సమస్యపై ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మీ సమస్యను సాధ్యమైన త్వరలోనే పరిష్కరిస్తారని తెలిపారు, ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ ప్రెసిడెంట్ తగరం రమేష్ వైస్ ప్రెసిడెంట్ నవీన్,తిరుపతిరావు, సురేష్, జ్వాలకృష్ణ పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి పెద్ద ఎదురుదెబ్బ

### మతోన్మాద పోకడలను, మోడీ అహంకారాన్ని ప్రజలు తిరస్కరించారు

### 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన బిజెపికి 240 సీట్లు మాత్రమే దక్కాయి

### ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ఎం. డి. అబ్బాస్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



బిజెపి నియంతృత్వ, మతోన్మాద పోకడలను, మోడీ అహంకారాన్ని పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని, రాజ్యాంగానికి, ప్రజాస్వామిక విలువలకు పట్టం కట్టారని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ఎం. డి. అబ్బాస్ అన్నారు. మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లో రామ్మోహన్ రావు అధ్యక్షతన పార్లమెంటు ఎన్నికలు - పరిశీలన అంశం పై ట్రస్ట్ భవనంలో చర్చా గోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో అబ్బాస్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి కి పెద్ద ఎదురుదెబ్బ తగిలిందని, 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మార్చాలని చూసిన బిజెపి కి 240 సీట్లు మాత్రమే ఇచ్చి ప్రజలు ముకుతాడు వేశారని అన్నారు. ప్రజల దైనందిన జీవిత సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలం చెందిన బిజెపి మత విద్వేషాలు రెచ్చగొట్టి మరోసారి విజయం సాధించాలని చూసిందని దీనిని ప్రజలు తిరస్కరించారని ఆయన అన్నారు. విభిన్న సంస్కృతుల నిలయమైన దేశాన్ని ఏక సంస్కృతి లోకి కుదించాలనే బిజెపి ప్రయత్నాన్ని ప్రజలు ప్రతిఘటించారని, వైవిధ్యమే మన దేశ బలమని, దానినే ప్రజలు కాపాడుకోవడం కోసం కృషి చేశారని అన్నారు. అయితే ప్రమాదం తొలగిపోలేదని మరింత పట్టుదలతో నియంతృత్వ, మతోన్మాద పోకడలకు వ్యతిరేకంగా నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో హుస్సేన్, ఈ. వి. ఎల్. నారాయణ, చంద్రశేఖర్, రాధా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల అశ్రద్ధ పనికిరాదు

### ప్రముఖ స్త్రీ వైద్యనిపురాలు డాక్టర్ అంకం భానుప్రియ

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



ఆరోగ్యం విషయంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ అశ్రద్ధ వహించవద్దని ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ అంకం భానుప్రియ సూచించారు.నిజామాబాదు నగరంలోని గౌతంనగర్ పద్మశాలి సంఘం భవనంలో గౌతమి మహిళా వినియోగదారుల సంఘం, అంకం హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మహిళా వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ అంకం భానుప్రియ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలకు ఉచితంగా బీపి, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకం భానుప్రియ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ పనికిరాదన్నారు. అనారోగ్యం కలిగితే సొంత వైద్యం చేసుకోకుండా డాక్టర్ ను సంప్రదించాలన్నారు. మహిళల్లో రక్తహీనత సమస్య ఉంటుందని వారు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌతమి మహిళా వినియోగదారుల సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు శోభ, అంకం హాస్పిటల్ ఎం. డి. అంకం జగదీష్, లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి డి. యాదగిరి, ప్రభుత్వ ఉద్యోగుల కోఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి పెంటం దత్తాద్రి, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు అనుమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అధికారిక నృత్యం పేరిణి నాట్యాన్ని ప్రపంచ వ్యాప్తి చేసిన ఘనత భీమన్ మాస్టర్ దే

### నిజామాబాద్ నగరంలో భీమన్ మాస్టర్ స్థూపం ఏర్పాటు చేయాలి

### భీమన్ మాస్టర్ 4వ వర్థంతి సందర్భంగా పలువురు వ్యక్తులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తెలంగాణ రాష్ట్ర అధికారిక నృత్యం పేరిణి నాట్యాన్ని ప్రపంచ వ్యాప్తి చేసిన ఘనత భీమన్ మాస్టర్ దే అని శిష్యులు అన్నేల దేవి రాజేష్ అన్నారు. ఇందూరు నటరాజు అభినయ రారాజు భీమన్ మాస్టర్ నాలుగవ వర్ధంతిని కుటుంబ సభ్యులు, శిష్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భీమన్ మాస్టర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భీమన్ నృత్యానికేతన్ ద్వారకా నగర్ నిజామాబాద్ లో వారి ఇందూరు ప్రాంతంలో మొట్టమొదటిగా శాస్త్రీయ నృత్యాన్ని పరిచయం చేశారని, తెలంగాణ రాష్ట్ర అధికారిక నృత్యం పేరిణి నాట్యాన్ని ప్రపంచ వ్యాప్తి చేశారని కొనియాడారు. అందరూ కలిసి వారి నాట్య సేవలు చిరస్థాయిలో ఉండాలని, భీమన్ మాస్టర్ స్తూపం ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ప్రభుత్వ అనుమతి కొరకు నిజామాబాద్ డిస్టిక్ డ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆనంద్ డాన్స్ మాస్టర్ సలహాదారుడు సాయిబాబు జానపద కళాకారుడు సాయి లవోల, వైస్ ప్రెసిడెంట్ వినయ్ మాస్టర్, సెక్రటరీ తోట సతీష్, సంగీతకారులు చంద్రశేఖర్, అంజలి, గీతాంజలి, పేరిణి శ్రీనివాస్ రెడ్డి, పేరిణి రవి, పేరిణి మహేష్, చిన్న డాన్స్ మాస్టర్ ప్రియ శిష్యుడు రాజేష్, అభిమానులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనకు వెళ్తున్న దామోదర్‌కు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అమెరికా లోని రిచ్మండ్, డల్లాస్ ప్రాంతాల విదేశీ పర్యటనకు వెలుతున్న సందర్భంగా ఆయనకు నిజామాబాద్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్షుడు పెందోట అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడు వి. యన్. వర్మ, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, కొనతల సాయిరెడ్డి, బానోతు సందీప్ అభినందనలు తెలిపారు. అమెరికా లోని డల్లాస్, రిచ్మండ్ లలో పల్లె పాడు దామోదర్ పలు సంక్షేమ కార్యక్రమాలకు హాజరు కావడంతో పాటు, ముఖ్యంగా వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించి యుఎస్ ఎఫ్ డి ఎ అధికారులను ఆయన కలువనున్నారు. యుఎస్ ఎఫ్ డి ఏ ఔషదాల నాణ్యత పై అంతర్జాతీయ స్థాయిలో పలు దేశాలకు సూచనలు అందిస్తున్న క్రమంలో మన దేశంలో ముఖ్యంగా తెలంగాణా రాష్ట్రంలో మందుల నాణ్యత పై వినియోగదారుల సంక్షేమం కొరకు జాగ్రత్తల పై పల్లెపాడు దామోదర్ అమెరికాకు పర్యటనకు వెళ్లడం హర్షణీయమని ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్ తెలిపారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**

అబ్దుల్లా పూర్ మెట్టు మండలం పరిధిలోని పిగిలిపూర్ గ్రామం లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, స్థానిక మండల మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (17-06-24)_times of varha main (13-2).qxd 6/17/2024 6:07 AM Page 4



## గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే రాజాసింగ్




టైమ్స్ అప్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ పట్టణంలో జరిగిన ఘర్షణలో గాయపడిన అరుణ్ రాజును గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పరామర్శించారు. మియాపూర్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అరుణ్‌ను రాజాసింగ్ కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రాజాసింగ్.. మెదక్ ఘటనలో పోలీసులు సరైన సమయానికి స్పందించి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. తమ ఘోరక్షకులు పశువులు ఉన్నాయని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చారని చెప్పారు రాజాసింగ్. కానీ, వాటిని కాపాడటంతో పోలీసులు తీవ్ర నిర్లక్ష్యం వహించారన్నారు. నేరుగా వెళ్లి గోరక్షకులు వాటిని రక్షించే ప్రయత్నం చేశారన్నారు. అయితే, గోరక్షకులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారని ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. పోలీసులకు సమాచారం అందించగానే స్పందించి ఉంటే.. అరుణ్ రాజు గాయపడేవాడు కాదన్నారు.

హాస్పిటల్‌పైన.. డాక్టర్ కారుపైన దాడి చేసిన వారిపై కేసులు పెట్టారా? అని పోలీసులను రాజాసింగ్ ప్రశ్నించారు. దాడి చేసిన వారిపై కాకుండా.. బీజేపీ కార్యకర్తలు, బీజేవైఎం కార్యకర్తలపై పోలీసులు కేసులు పెడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను ఫాలో చేయడంలో పోలీసులు విఫలం అవుతున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత హిందువులపై ఇంకా దౌర్జన్యాలు పెరిగాయన్నారు. బీజేపీ కార్యకర్తలకు, గోరక్షకులకు తాము అండగా ఉంటామని.. మెదక్‌లో గెలిచిన రఘునందన్ రావు అండగా ఉంటారని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు.

## సిఎంపిఎఫ్ చిట్టిల ఆలస్యానికి సిబ్బందిని బాధ్యులని అనడం సరికాదు





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికులకు సిఎంపిఎఫ్ చిట్టీ ల ఆలస్యానికిలేదని జిఎం కార్యాలయ సిబ్బంది బాధ్యులని ఏఐటీయూసీ నాయకులు మాట్లాడటం సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు సిఎంపిఎఫ్ చిట్టీల ఆలస్యానికి జిఎం కార్యాలయ సిబ్బంది బాధ్యులని అనడం ఎంతవరకు సమంజసమని, ఇది వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని, దీనిని సిఐటియుగా ఖండిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఎన్నికలలో పాల్గొన్న ఉద్యోగులకు ఓడి మస్టర్ ఇచ్చేందుకు యాజమాన్యం సానుకూలంగా స్పందించి, త్వరలో ఉత్తర్వులు విడుదల చేస్తామని చెబుతూ, దాటవేత ధోరణి ప్రదర్శించడం సరైనది కాదన్నారు. సిఎంపిఎఫ్ చిట్టీలు త్వరలో ఇప్పిస్తున్నామని, తామే మాట్లాడమని గతంలో చెప్పిన మీరే, ఆలస్యమవుతున్నందున ఎక్కడ కార్మికులు ప్రశ్నిస్తారోనని నేడు జిఎం కార్యాలయ సిబ్బందిపై నెపం నెట్టివేయడం సమంజసం కాదని సూచించారు. ఏరియాలోనే కాకుండా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో సిఎంపిఎఫ్ చిట్టీ లు ఇవ్వని సంగతి గుర్తుంచుకోవాలని, మిగిలిన ఏరియాల్లో ఎవ్వరూ కారణమో చెప్పాలని ప్రశ్నించారు. గుర్తింపు పత్రం కొరకు పోరాటాలు చేస్తామని చెప్పడమే తప్ప చేయడం లేదని, యాజమాన్య కార్యక్రమాలకు గుర్తింపు సంఘం హోదాలో హాజరవుతూ, సమస్యలపై అడిగితే మాత్రం గుర్తింపు పత్రం రాలేదని చెబుతూ, గనులపై జరిగే సేఫ్టీ కమిటీ సమావేశాలకు ఏ విధంగా హాజరవుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

భారీ జన సందోహం, డబ్బు చప్పుళ్ళు, స్వాగతాల మధ్య సందడిగా సాగిన కార్యక్రమం

విద్యుత్తు, పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష

ప్రజల నుంచి వినతుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. సుమారు ఐదు కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వివిధ గ్రామాల్లో శంకుస్థాపనలు చేశారు. ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, వేలాదిమంది మహిళలు చిన్నారులు అడుగడుగునా ఘన స్వాగతాలు పలికారు. పార్టీలకు అతీతంగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభానికి వస్తున్న డిప్యూటీ సీఎం కు స్వాగతం తెలియజేస్తూ ఫ్లెక్సీలు ప్రదర్శించడం గమనార్హం. మహిళలు మంగళ హారతులు పడుతూ బంతిపూలు చల్లి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. డబ్బు చప్పుళ్ళు, డీజే శబ్దాలతో ఆదివారం బోనకల్లు మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. డిప్యూటీ సీఎం హైదరాబాద్ నుంచి నేరుగా బోనకల్లు మండలంలోని మోట మర్రి గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో 2.26 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్ తో నేరుగా పెద్ద బీరవల్లి గ్రామానికి చేరుకున్నారు. అక్కడ 81 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి తూటుకుంట్లకు ప్రయాణమయ్యారు. తూటుకుంట్ల నుంచి వల్లపురం వరకు సుమారు 180 లక్షలతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తూటికుంట్లలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ స్థానికులు వివిధ సమస్యలను డిప్యూటీ సీఎంకు వివరించగా ఆయన అందరి సమస్యలు సావధానంగా విన్నారు. వినతి పత్రాలు స్వీకరించారు. చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మార్గమధ్యంలో ప్రతి చోట నియోజకవర్గ ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు , భట్టి సార్.. భట్టి సార్ అంటూ దారుల వెంట చిన్నారులు పలకరించగా డిప్యూటీ సీఎం తన వాహనం దిగి చిన్నారులతో ఆనందాన్ని పంచుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్ , కలకోట సొసైటీ అధ్యక్షులు, కర్నాటి రామకోటేశ్వరరావు, మైనేని నారాయణ, జడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే జమాలుద్దీన్, మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, ప్రాణుల గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టి కొండ రామకృష్ణ, బిపి నాయక్, చేబ్రోలు మల్లికార్జున్, ఎస్ కే జానీ, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ సెలవు కాబట్టి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

17వ తేదీ సోమవారం బక్రీద్ పండగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వ సెలవు దినము కావున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి దరఖాస్తులు ఇచ్చేందుకు కలెక్టరేట్ కు రావొద్దని ఆయన తెలిపారు.

## మెదక్ మత ఘర్షణ సంఘటనలో 9 మందిపై కేసు

మల్టీ జోన్ ఐజి రంగనాతన్





టైమ్స్ ఆఫ్ వార్తా మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ పట్టణంలో శనివారం రాత్రి ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో 45 మందిని గుర్తించి, అందులో 9 మందిని అరెస్ట్ చేసి, 3 కేసులు నమోదు చేసినట్లు మల్టీజోన్ ఐజీ రంగనాథ్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో మీడియాకు ఆయన వివరాలు వెల్లడించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఎవరూ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించవద్దన్నారు. సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని కోరారు. మరికొంత మందిని రిమాండ్ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పశువులు తరలిస్తున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని సూచించారు. ఎవరూ కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, ఎంత వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

## దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత

బెల్లంపల్లి ఏసిపి ఏ రవి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని, ఉన్నత శిఖరాలను, అధిరోహించి వచ్చునని, అంతటి శక్తి యువతకి ఉందని, దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కాశిరెడ్డి పల్లె గ్రామ పరిధిలోని యువకులకు ఆదివారం రామగుండం సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు, పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్, క్రికెట్ కిట్లను పంపిణీ చేయగా, ఈకార్యక్రమానికి బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ లు ముఖ్య అతిథిగా హాజరై, యువకులకు వాలీబాల్ కిట్లు అందజేశారు.

అదేవిధంగా కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యంపల్లి, దుబ్బగూడెం గ్రామాలలో నిర్వహించిన పోలీసులు మీకోసం కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సిఐ సయ్యద్ అఫ్జలూద్దీన్ లు మాట్లాడుతూ, యువకులు క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని ,విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఉదయం వ్యాయామం చేసి, ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సంపాదించి, తల్లిదండ్రుల పేరు నిలబెట్టి, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా పోలీసులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాళ్లగురిజాల ఎస్ఐ నరేష్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువకులను బలిసుకుంటున్న ఆన్లైన్ బెట్టింగ్

ప్రగతి ధర్మారంలో యువకుడు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఆన్‌లైన్ బెట్టింగ్‌లో(ఆన్లైన్ బెట్టింగ్) మోసపోయి ఓ యువకుడు ఆత్మహత్యకు (కమిటీడ్ సూసైడ్ ) పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లాలో చోటు చేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. మెదక్‌జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన దొమ్మాట భాను ప్రసాద్(24) అనే యువకుడు గత కొన్ని రోజులుగా ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతూ కాలం గడుపు తున్నాడు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్‌లో బెట్టింగులు పెడుతూ లక్షా యాభై వేల రూపాయలు పోగుట్టుకున్నాడు. దీంతో తీవ్ర మన స్థాపానికి గురైన యువకుడు ఐదురోజుల క్రితం తన వ్యవసాయ బావివద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు తరలించారు. భాను ప్రసాద్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఒక్కగానొక్క కొడుకు చనిపోవడంతో తల్లితండ్రుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## ఘనంగా బోర్లం గ్రామ బీఆర్ఎస్ నాయకుల వివాహ వార్షికోత్సవ, జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ సర్పంచ్ కే సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతుల పెళ్లి రోజు వేడుకలను వారి స్వగృహం లో కార్యకర్తలు నాయకులు యూత్ సభ్యులఆధ్వర్యంలోకేక్ కట్ చేసి సన్మానం చేసి ఘనంగా నిర్వహించి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహంవద్ద గల చౌరస్తాలో బోర్లం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బోర్లం గ్రామ రెడ్డి సంఘం, అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మండల బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ జలీల్, మండల బీఆర్ ఎస్ పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు,మాజీ ఉపసర్పంచ్ మమ్మాయి కాశీరం గంగ పుత్ర సంఘం అధ్యక్షులు గూల దుర్కి గంగాధర్, సొసైటీ డైరెక్టర్ మన్నె రమేష్,సునుగురు సత్యం,కాపర్తి భరత్, గ్రామ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి జగ్గా ఆనంద్ ,బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ సులేమాన్, కల్లూరి,రాజారామ్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మమ్మాయి లక్ష్మణ్, , మన్నె అనిల్, సయ్యద్ మెహరాజ్ ఎర్రోళ్ల బాలు, జోగోళ్ళ మోహన్, సింగరి వెంకటేష్, మంద గణేష్ సయ్యద్ వహిద్, రాజ్ కుమార్,,జె. హన్మంత్, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డు శ్రీకృష్ణ టెంపుల్ సమీపంలోని వై జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఈ మార్గంలో నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనదారులు పాదాచారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రియదర్శిని కాలనీ నుండి కుంట్లూర్ రోడ్డుకు వచ్చే సమయంలో హయత్ నగర్ నుండి కుంట్లూరు వైపు వెళ్లే వాహనాలు తరచుగా ఢీకొని రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ వన్ కు చెందిన ఓ వ్యక్తి వై జంక్షన్ మధ్య రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ప్రాణాలు కోల్పోవడం జరిగింది. హయత్నగర్ నుండి కుంట్లూరు వైపు, కుంట్లూరు నుండి హయత్ నగర్ వైపు వెళ్లే కొందరు వాహనదారులు ఈ రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో హద్దు అదుపు లేకుండా మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆదివారం రోజు కూడా భార్యాభర్తలు ప్రియదర్శని కాలనీ నుండి కుంట్లూరు రోడ్డు వైపు మలుపు తిరిగే సమయంలో ఒక వాహనం వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో అతడి కాళ్లు చేతులకు గాయాలయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డుపై ఎలాంటి ప్రాణ నష్టం జరగకముందే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సమీప కాలనీ వాసులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

TIMES OF VARTHA (17-06-24)_times of varha main (13-2).qxd 6/17/2024 6:07 AM Page 5



# గిరిజన బాలికను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..!

**లంబాడి హక్కుల పోరాట సంఘం ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్**

**దోషులను వెంటనే శిక్షించి మైనర్ బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి**

**గుగలోతు రవి నాయక్ తెలంగాణ ఉద్యమకారులు**

**చిన్న గూడూరు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు, సురేష్ నాయక్.**

**బాలిక కుటుంబానికి పరామర్శించిన ఎల్ హెచ్ పి ఎస్ బృందం..**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా, మరిపెడ బంగ్లా మండలం, ఎల్లంపేట గ్రామ పరిధిలో లక్ష్మీ తండా కు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం హైదరాబాదుకి వలస వచ్చింది. మియాపూర్ పరిధిలో ఏటిగడ్డ తండా దగ్గర నివాసం ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. బానోత్ నరేష్ కుమార్తె బి. వసంత (12) సంవత్సరాలు తేదీ07.06.2024న ఉదయం చాక్లెట్ కోసమని కిరాణం దుకాణం కి వెళ్ళింది. అప్పటి నుంచి ఇంటికి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ చుట్టుపక్కల హైదరాబాదులో వెతికారు ఎక్కడ కనిపించలేదు చివరికి 14.6.2024 శుక్రవారం ఉదయం 9:30 కి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి చెత్తకుప్పలు పాపను అత్యాచారం చేసి హత్య చేసి తగలబెట్టిన దృశ్యం కొంతమంది చూసి సమాచారమిచ్చారు. అప్పటికి పాప బతికి ఉందని ఉత్సాహముతో అక్కడికి వెళ్లిన తల్లిదండ్రులు శవమయి కనిపించడంతో అరణ్య రోధనాతో ఏడుపులు మొదలుపెట్టడంతో చుట్టుపక్కల వాళ్ళు గుమ్మిగూడారు. పాప మిగతా జీవితం పడి ఉండడంతో అయ్యో పాపం అని హితో బోధించారు. సరైన టైంలో పోలీసులు ప్రయత్నం చేసి ఉంటే తమ పాప బ్రతికి ఉండేదని వాళ్లు అన్నారు అక్కడ సీసీ కెమెరా లేవని నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి వదిలించుకున్నారు. చివరికి తల్లిదండ్రులు మూఢనమ్మకంతో మంత్రాల దగ్గర సాములతో వెళ్లి తమ బాధను వెళ్ళబోసుకున్నారు. వారు మీ పాప బతికే ఉందని ఇతబోదన చేశారు తప్ప చివరికి పాప మిగలలేదు తక్షణమే వసంత కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వారి ఇంటికి వెళ్లి ఎల్ హెచ్ పి ఎస్ బృందం పరామర్శించడం జరిగింది. పరామర్శించిన ఎల్ హెచ్ పి ఎస్ పార్లమెంట్ ఇన్చార్జి రాందాస్ నాయక్, , ఎల్ హెచ్ పి ఎస్ మంగిలాల్ నాయక్,శివ వర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ప్రజాసేవ సొసైటీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

నిరుపేదలకు ఎలాంటి ఆపద వచ్చినా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉండి, సహాయం అందించడంలో ముందుంటుందని సొసైటీ అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్ తెలిపారు.సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణానికి చెందిన అవనగంటే రాధాకృష్ణ కుటుంబానికి, పట్టణంలోని వారి నివాసంలో 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు అందజేసి, చేయూతనందించారు.ఈ సందర్భంగా అజీమోద్దీన్ మాట్లాడుతూ, అవనగంటే రాధాకృష్ణ జెఎల్ఎం శిక్షణ సమయంలో జారిపడి, ఎముకలు విరగడం తో ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారని, నిరుపేద రాధాకృష్ణ కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో సొసైటీ ఆధ్వర్యంలో సహాయం అందజేశామని తెలిపారు. పేద ప్రజలకు ఆపద సమయంలో సొసైటీ ఏదో రూపంలో సహాయం చేస్తుందన్నారు. ఈకార్యక్రమానికి సహకరించిన కంపెల్లి కుటుంబానికి, గణేష్, రాజేందర్ లకు, సహకరించిన ప్రతిఒక్క దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ అధ్యక్షుడు నిందించటం రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు ఎండి జావిద్ పాషా, లోబో, చింటు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ప్రక్కనే ప్రమాదానికి పొంచి ఉన్న బావి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వరంగల్ ఖమ్మం వెళ్లే జాతీయ రహదారి పక్కనే ప్రమాదానికి పొంచి ఉన్న పాత బావి అని ప్రజల ఆరోపిస్తున్నారు. వరంగల్ నుండి ఖమ్మం వెళ్లి జాతీయ రహదారి రోడ్డు ప్రక్కన గోపతండ, పెదనాగారం మధ్యలో బావి దట్ట మైన పొదలను అల్లుకొని ఉన్నాదని వాహనాదారులు తెలిపారు. గతంలో ఈ బావిలో లారీలు కూడా బోల్తా పడ్డాయని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే పట్టించుకుని ముళ్లపదులతో అల్లుకొని రోడ్డు పక్కన ఉన్న బావిని పూడ్చి వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## లయన్స్ జోన్ చైర్మన్‌గా జీలకర్ర విజయానంద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్షుడు జీలకర్ర విజయానంద్ 2024 - 25 సంవత్సరానికి గాను లయన్స్ జోన్ చైర్మన్ గా నియమితులయ్యారు. లయన్స్ జిల్లా గవర్నర్ నగేష్ పంపటి ఈ మేరకు విజయానంద్ కు నియామక పత్రం అందజేశారు. విజయానంద్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్, కామారెడ్డి,కామారెడ్డి వివేకానంద,సదాశివనగర్ క్లబ్ లకు జోన్ చైర్మెన్ గా వ్యవహరిస్తారు. లయన్స్ సేవలను మరింత విస్తృతపరుస్తానని జోన్ చైర్మెన్ గా నియమితులైన విజయానంద్ ఈ సందర్భంగా చెప్పారు. తనపై నమ్మకంతో జోన్ చైర్మెన్ పదవి ఇచ్చిన జిల్లా గవర్నర్ కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయానంద్ కు జోన్ చైర్మన్ పదవి రావడం పట్ల ఇందూర్ క్లబ్ కార్యదర్శి చింతల గంగాదాస్, కోశాధికారి మచ్చ రవీందర్, పూర్వాధ్యక్షుడు డి. యాదగిరి, పి. లక్ష్మినారాయణ, బి. గురుప్రసాద్, తదితరులు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త మర్యాదపూర్వకంగా కలిశారు. ఢీల్లీ లోని గోమతి భవన్ నార్త్ బ్లాక్ లోని హెూం సహాయ శాఖ కార్యాలయంలో తెలంగాణ నుంచి నూతనంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ 3.0 లో తెలంగాణ నుంచి ఇద్దరికీ అవకాశం కల్పించినందుకు మోదీ కి పార్టీ పెద్దలకు ఈ సందర్భంగా ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.

## దుర్గామాత ఉత్సవాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం

టైమ్స్ఆఫ్ వార్త-పటాన్చెరువు:

దుర్గమాత ఉత్సవాలకు ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయంను అందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు మండల్ బేగంపేట తండాలో దుర్గమాత గుడి అభివృద్ధి కోసం తండావాసులు, గ్రామస్తులు కోరగా, వెంటనే స్పందించి, రూ.30 వేల రూపాయల ఆర్థిక సాయంను ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేందర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్కాన్ కేంద్రానికి ప్రచార వాహనం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు నగరంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శ్రీకృష్ణుని భక్తి తత్వాన్ని బోధిస్తూ ప్రజలను ధర్మం వైపు నడిపించే విధంగా విశేష కృషిని నిర్వహిస్తున్న ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రానికి ఇందూరు నగరం మహేశ్వరి సేవా సమాజ్ వారు ధర్మ ప్రచార రథాన్ని బహుమతిగా ప్రధానం చేశారు. ఈ వాహనం ద్వారా నగర సంకీర్తన, ధర్మ ప్రచార కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ఇస్కాన్ కేంద్ర నిర్వాహకుడు రామానంద ప్రభు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్వరి సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ ధర్మం కోసం ఎవరు మంచి పని చేసినా వారికి తమకు తోచిన విధంగా సహకరించాలని తమ పూర్వీకులు చెప్పిన విధంగా తాము ఈ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరి సమాజ్ ప్రతినిధులు రామ్ స్వరూప్ డాలియా, పవన్ కేడియా, బాలకృష్ణ ఇనాని, కమల్ కిషోర్, గిరి దారి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అనిల్ కదం, దాత్రిక రమేష్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఆర్పీలో వికలాంగులకు వీల్ చైర్లను అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

వికలాంగులకు వీల్ చైర్లను అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. ఎడపల్లి మండలంలోని ఏఆర్పి ఉన్నత పాఠశాలకు చెందిన 1987 బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్ధి ఎన్ క్రిష్ణ గోపాల్ తన మిత్రులతో కలిసి ముగ్గురు వికలాంగులకు ఆదివారం వీల్ చైర్లను అందజేశారు. వీల్ చైర్లు లేక నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్న వారిని చూసిన క్రిష్ణ గోపాల్ అనే పూర్వవిద్యార్థి తన స్వంత ఖర్చులతో మూడు వీల్ చైర్లను కొనుగోలు చేసి ఆదివారం వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో 1987 పదవతరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు నేమాని శ్రీనివాస్ రావు, సాయిరెడ్డి, భూమానంద్, పూర్వ విద్యార్థులు అబ్దుల్ వాహెబ్ బారీ, శ్రీనివాస్ గౌడ్, మంజూర్,తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తా..!

**ననావత్ భూపాల్ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్య సాధనకు ప్రభుత్వం సహాయ, సహకారం అవసరం ఉందని ప్రముఖ పారిశ్రామిక, వ్యాపార, రాజకీయవేత్త, కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని సచివాలయంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ అనిత రామ చంద్రన్ తో సంప్రదింపులు జరిపారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఉత్పత్తి అయ్యే ముడి సరుకు ఆదారితంగా పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఐటీ, విదేశీ ఎగుమతులు చేపట్టి మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎందరో యువకులు, విద్యావంతులు అయిన నిరుద్యోగులకు వేల మందికి ఉపాధి అవకాశం ఇచ్చే ప్రణాళికను సీతక్కకు అందించారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రామచంద్రు నాయక్ సహకారంతో తొలి విడతగా డోర్నకల్ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చి దిద్దే ప్రయత్నం చేస్తున్నట్లు భూపాల్ నాయక్ చెప్పారు. 2024 నుండి ఈ దిశగా ప్రయత్నం మొదలు పెట్టి 2025 నుండి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ నుండి తన రాజకీయ భవిష్యత్ కోసం ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రయత్నం చేసిన ఆయన భవిష్యత్ భరోసా పేరుతో ప్రజల ముందు ఉంచిన వాగ్దానాన్ని నెరవేర్చే పనిలో ఉన్నారు. రాజకీయ, వర్గ విభేదాలకు తావు లేకుండా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ లతో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిగత అందరు ఎమ్మెల్యేల సహాయ, సహకారంతో పెద్ద ఎత్తున ప్రణాళికలు వేస్తున్నట్లు భూపాల్ నాయక్ తెలిపారు. ఇప్పటికే వివిధ వ్యాపార, వాణిజ్య, విదేశీ ఎగుమతి రంగాల్లో ఉన్న తనకు ఇది పెద్ద కష్టం కాదని, తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ పార్లమెంట్ ను రోల్ మోడల్ గా చేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని, ప్రభుత్వం తన లక్ష్యానికి సహాయ, సహకారం అందిస్తే ఆయా పనులు 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తానని ఆయన మంత్రి సీత్సక్కకు వివరించారు. పార్లమెంట్ పరిధిలో తన ప్రాజాక్ట్ పనులు, నివేదికలు, ప్రాతిపదిక స్థలాలు, పరిశ్రమల గుర్తింపు పనుల కోసం సిబ్బంది పనులు చేస్తున్నారని భూపాల్ నాయక్ వివరించారు.

## అడక్వసిని తొలగించి ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

**ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు బోయ రాములు**

టైమ్స్ఆఫ్ వార్త-చౌటుప్పల్:



నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పదోన్నతులపై బదిలీలు చేపట్టడం పట్ల ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బోయ రాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయ రాములు మాట్లాడుతూ... గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల స్కూల్ అసిస్టెంట్ పదోన్నతుల సీనియారిటీ లిస్ట్ లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు మెరిట్ లో ఉన్నప్పటికీ అడక్వసి పేరుతో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించడం లేదు. అందువల్ల ప్రమోషన్లు లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది. కావున ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల పదోన్నతికి అడ్డంకి గా మారిన జీవో నెంబర్ రెండులో ఉన్నటువంటి అడక్వసి అనే పదాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తొలగించి, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రస్తుతం ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
17-06-2023


# కృష్ణా జలాల్లో సగం దక్కాల్సిందే..




**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు , అధికారులకు స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని తెలిపారు. నీటిపారుదల శాఖకు సంబంధించి సుప్రీంకోర్టు, ట్రైబ్యునళ్లలో ఉన్న అంశాలపై మంత్రి ఆదివారం హైదరాబాద్ జలసౌధలో సమీక్ష నిర్వహించారు. సీనియర్ న్యాయవాదులు వైద్యనాథన్, రవీందర్ రావు, ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు, ఇంజినీర్లతో సమావేశమై సంబంధిత అంశాలపై చర్చించారు. బచావత్ ట్రిబ్యునల్ కృష్ణానదీలో 75శాతం నమ్మకమైన నీటి లభ్యత కింద 2130టిఎంసీలను లెక్కతేల్చి ఈ నీటిని మూడు రాష్ట్రాలకు కేటాయించింది. మహారాష్ట్రకు 585టిఎంసీలు, కర్ణాటకకు 734టిఎంసీలు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811టిఎంసీల నీటిని పంపిణీ చేసింది. ఈ నీటిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కొనసాగినంత కాలం రాలయసీమ , ఆంధ్రపాంతానికి 66శాతం , తెలంగాణ ప్రాంతానికి 34శాతం నీటి పంపిణీ జరిగింది. ఈ లెక్కన ఏపికి 512టిఎంసీల నీటివాటా దక్కగా , తెలంగాణ ప్రాంతానికి కేవలం 299టిఎంసీలే లభించాయి. నీళ్లు ,నిధులు , నియామకాలే ప్రాతిపదికగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కృష్ణానదీజలాలపై సమాన వాటానీటిని పొందేందుకు చర్యలు చేపట్టింది. బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ కృష్ణాలో నీటి లభ్యత లెక్కలను తేల్చింది. 65శాతం డిపెండబులిటీ కింద నదిలో 2582టీఎంసీల నీటి లభ్యతను లెక్కించింది. అందులో మహారాష్ట్రకు 666టిఎంసీలు, కర్ణాటకకు 911టిఎంసీలు , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 1001 టిఎంసీలు కేటాయిస్తూ కేంద్ర జలసంఘానికి నివేదిక అందజేసింది. అయితే ఈ నివేదిక నోటిఫై వద్ద ఆగిపోయింది. కేంద్రం ఈ దీన్ని గెజిట్ కాకుండా నిలిపివేసింది. ఈ లోపు 2014లో తెలంగాణ కొత్తరాష్ట్రంగా ఏర్పడటంతో పరిస్థితులు మారిపోయాయి. తమ రాష్ట్ర నీటి అవసరాలు , సమస్యలు ట్రిబ్యునల్‌కు వినిపించే అవకాశాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో పోరాడింది. న్యాయస్థానాలకు మొరపెట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర అభిప్రాయాలన గౌరవించిన కేంద్ర ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు తెలంగాణ వాదనలకు అవకాశం కల్పించింది.అంతే కాకుండా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ గడువును 2025జులై 31వరకూ పొడిగించింది. ఈ నేపథ్యంలో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కష్ణానదీజలాల్లో సమాన వాటకోసం మరింత పట్టు బిగించింది. కృష్ణాలో 575టిఎంసీలను కేటాయించాలని కోరుతూ ఇప్పటికే అఫడవిట్ ధాఖలు చేసింది. లేదంటే ఉమ్మడి ఏపికి కేటాయిస్తూ బ్రజేష్ కుమార్ ట్రిబ్యునల్ చేసిన 1001 టిఎంసీల నీటి కేటాయింపుల ప్రతిపాదనలో తెలంగాణ రాష్ట్రానికి 500టిఎంసీలు కేటాయించే విధంగా ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించేందుకు అవసరమైన చర్యలు చేపట్టింది. ఇదే అంశాలపై ఆదివారం నాడు అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చర్చించారు. కృష్ణా నది జలవివాదాల రెండో ట్రైబ్యునల్, సుప్రీంకోర్టులో ఉన్న వివిధ అంశాల పరిస్థితి, ముందుకెళ్లాల్సిన మార్గాలను సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ వివరించారు. 2015లో ఏపీతో కృష్ణా జలాల విషయంలో కేవలం ఆ ఏడాదికి మాత్రమే అడ్ హక్ పద్ధతిన అంగీకారం కుదిరినట్లు చెప్పారు. ఈ క్రమంలో కృష్ణా జలాల్లో తగిన వాటా కోసం ట్రైబ్యునల్ ముందు ప్రయత్నించాలని మంత్రి ఉత్తమ్ తెలిపారు. తీర్పు వచ్చే వరకు కృష్ణా జలాల్లో 50:50 వాటా కోసం ప్రయత్నించాలని నిర్ణయించారు.అయితే సుప్రీంకోర్టు ముందున్న ట్రైబ్యునల్ అవార్డు అంశాన్ని మహారాష్ట్ర, కర్ణాటకతో చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మేలని వైద్యనాథన్ సూచించారు. ఈ ప్రతిపాదనకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆమోదం తెలిపారు. అయితే శ్రీశైలం, సాగర్ కాంపోనెంట్లను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదని మంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో వాటా, ప్రజల ప్రయోజనాల కోసం చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు చట్టబద్ధమైన వాటా దక్కాల్సిందేనని చెప్పారు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటాకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీంకోర్టు, ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులకు, సీనియర్ న్యాయవాదులకు సూచించారు. కృష్ణా జలాల విషయంలో విభజన జరిగిన తర్వాత నుంచి ఇప్పటివరకు కూడా ఎలాంటి స్పష్టత రాలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## జిల్లా యువకునికి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం

### హర్షం వ్యక్తం చేసిన హరిదా రచయితల సంఘం

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్**






నిజామాబాద్ జిల్లాకు చెందిన రమేష్ కార్తీక్ నాయక్ కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం దక్కింది. నిజామాబాద్ జిల్లా లోని జక్రాన్పల్లి తాండాకు చెందిన యువ రచయిత, కవి బంజారా ముద్దుబిడ్డ రమేశ్ కార్తీక్ నాయక్ తాను రాసిన తొలి కథా సంపుటి "ధావ్లో" పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ యువజన సాహిత్య పురస్కారం 2024ను ప్రకటించడం పట్ల హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ హర్షం వ్యక్తం చేశారు. 26 ఏళ్ల చిన్న వయసులోనే కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం అందుకున్న తొలి రచయిత రమేశ్ కార్తీక్ నాయక్ అని, ఈ పురస్కారం అందుకున్న తొలి బంజారా యువకుడు ఆయనే అని ఆయన వివరించారు. బంజారాల జీవన చిత్రాలను అతి సహజంగా తన కథలలో ఆకర్షణీయంగా చెప్పిన రమేష్ కార్తీక్ నాయక్ తన భవిష్యత్తు రచనలతో జ్ఞానపీఠ్, నోబెల్ పురస్కారాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన ప్రతిభ పట్టం కడుతూ 2023లో హరిదా రచయితల సంఘం హరిదా యువ సాహిత్య పురస్కారాన్ని బహుకరించి గౌరవించిందని ఆయన తెలిపారు. కథలు, కవిత్వం రెండు సాహిత్య ప్రక్రియలు సవ్యసాచిగా దూసుకుపోతున్న రమేష్ కార్తీక్ నాయక్ నిజామాబాద్ సాహిత్యాన్ని అంతర్జాతీయ శిఖరాలపై నిలబెట్టాడని అభినందించారు. రమేష్ కార్తీక్ నాయక్ అవార్డు స్వీకరించిన తర్వాత నిజామాబాద్ జిల్లా సాహితివేత్తల మధ్య అభినందన సభ జరుపుతామని ఆయన తెలిపారు.

## గనులు వేలం వేస్తారా.. వేయమంటారా?

(మొదటి పేజీ తరువాయి)..

సమాచారం. ఈ మేరకే ఖనిజాల వారీగా ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం రాగానే వేలం ప్రక్రియను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వేలంలో అర్హత సాధించిన వారికి ఆయా గనులను 30 ఏళ్లపాటు లీజుకు ఇవ్వనున్నట్లు సమాచారం.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**టైమ్స్ ఆఫ్ వార్త– మాక్లూర్**
మాక్లూర్ ఉన్నతపాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 1997 –98 బ్యాచ్ కు చెందిన మాక్లూర్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అందరుకలిసి, ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయసమ్మేళనం, తమకుటుంబ సభ్యులతో కలిసి జరుపుకొన్నారు. ఒకరినొకరు కుశలప్రశ్నలు వేసుకొని బాగోగులు తెలుసుకొన్నారు. చిన్న నాటి జ్ఞాపగాలను నెమరు వేసుకొన్నారు. తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించి పాదాబివందనం చేశారు. ఈ సందర్భంగా గురువులు,ఎవరేమి చేస్తున్నానని తెలుసుకొని, మీరుకూడ మీ పిల్లలను, వారి అభిరుచులకు తగ్గట్టు మంచి చదువులు చదివించి, ఉన్నతస్థాయిలో నిలపెట్టాలని దీవించారు. కార్యక్రమంలో విద్యార్థులు టి.శంకర్ గౌడ్, బి. సాయిలు, జమీల్ , రాజ్ కుమార్, వాసు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)..

తెలిపారు. విచారణకు ఆదేశించడం వరకే ప్రభుత్వం పని ఆ తర్వాత విచారణకు మాకు ఎలాంటి సంబంధం ఉండదు ఎలా విచారిస్తారు, ఎవరెవరిని పిలుస్తారు మాకు తెలియదని డిప్యూటీ సీఎం అన్నారు.

గత 10 సంవత్సరాల పాటు రాష్ట్రంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జమాబంధీ లేదు. కొద్దిమంది పెద్దలకు ప్రయోజనం చేకూర్చేందుకు ధరణి అనే పోర్టల్ ను తీసుకొచ్చారు. పార్ట్ – బి లో పెట్టినవి అపహరించేందుకు వేసులు బాటు కల్పించారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధరణి సమస్యలపై నిర్ణయం తీసుకుంటామని గతంలోనే చెప్పాం, దానిపై కమిటీ కూడా వేసాం, ఆ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాత అందరి అభిప్రాయాలను ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం అన్నారు. దీనికి సంబంధించి సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేలా, ప్రజలకు జవాబుదారీగా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు.



# అవకతవకలు జరగలేదు

**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :**
విద్యుత్ కొనుగోళ్లలో తెలంగాణ ప్రభుత్వానికి ఎక్కడా నష్టం జరగలేదని, ఆ విషయంలో ఏ విచారణకైనా సిద్ధమని బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ప్రభుత్వం ఎంక్వయిరీ కమిషన్ వేసిందని, గత ప్రభుత్వ చేసుకున్న ఒప్పందాలపై విచారణ చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు అసెంబ్లీలో సమాధానం కూడా ఇచ్చామని, ప్రభుత్వం శ్వేత పత్రాలు కూడా విడుదల చేశామని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యుత్ ఒప్పందాలపై విచారణకు ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ వేసిందని, కమిషన్ సందేహాలకు తమ పార్టీ అధినేత కెసిఆర్ సమాధానం ఇచ్చారని చెప్పారు. జస్టిస్ నరసింహారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 15 వరకు నోటీసులో గడువు ఇచ్చి 11న జరిగిన మీడియా సమావేశంలో ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారని అలా చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఆయన ప్రవర్తనతో ప్రజల్లో తప్పుడు సమాచారం వెళ్లేందుకు ఆస్కారం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ సంస్థల నిర్మాణంలోని ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు అంశంలో న్యాయ విచారణ పట్ల తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగంలో మ్మొదటిసారిగా యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మిస్తోందని పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పే విషయంలో అన్ని రకాల చట్టాలను, నిబంధనలు పాటిస్తూ కేంద్ర, రాష్ట్ర అనుమతులను సాధిస్తూ ముందుకు వెళ్లామని తెలిపారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఎక్కువ రేటుకు విద్యుత్ కొన్నాయని, తాము మాత్రం 3.90 పైసలకు విద్యుత్ తీసుకున్నామని వివరించారు. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై తాము అధికారంలో ఉన్నప్పుడే కాంగ్రెస్, బిజెపి నేతలకు అసెంబ్లీలో సమాధానం ఇచ్చామని తెలిపారు. కమిషన్ ఏర్పాటు కుట్రపూరితంగా జరిగిందని, ఏమైనా అవినీతి జరిగితే నిజానిజాలు బయటపెట్టాలని అన్నారు. కమిషన్ పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందని, కమిషన్ చైర్మన్ తన బాధ్యతల నుంచి తప్పుకోవాలని సూచించారు. విచారణకు కెసిఆర్‌కు మాత్రమే కాదు, అందరినీ పిలవాలని అన్నారు. కమిషన్ చైర్మన్ ఉద్దేశం ముందే తేలిపోయిందని పేర్కొన్నారు. బండి సంజయ్ అజ్ఞాపను మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి కలిసి కెసిఆర్‌పై కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి మారిపోయారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ వ్యక్తిగా ఉన్న ఆయన ఇప్పుడు మారారని చెప్పారు. చీకట్లో ఉన్న తెలంగాణను వెలుగుల తెలంగాణగా మార్చిన కెసిఆర్‌పై ఆయన సానుభూతి ఉంటుందనుకున్నామని, కానీ ఆయన తీరు అలా లేదని వాపోయారు. ఆయన నిజాయితీగా ఉంటే కమిషన్ బాధ్యత నుంచి వైదొలగాలని సూచించారు.




## 'బ్లాక్ బాక్స్'గా ఈవీఎంలు

(మొదటి పేజీ తరువాయి)..

విషయంలో వచ్చిన ఒక వార్త కథనాన్ని రాహుల్ తన పోస్ట్‌కు ట్యాగ్ చేశారు. ఈవీఎంను అన్‌లాక్ చేసే ఫోన్ శివసేన అభ్యర్థి బంధువు వద్ద ఉన్నదన్నది ఆ కథనం సారాంశం. కాగా, ఈవీఎంలను వాడొద్దనీ, వాటిని మానవులు లేదా ఏఐతో హ్యాక్ చేసే అవకాశమున్నదనీ, ఇది దేశానికి నష్టాన్ని కలగజేస్తుందని టెస్లా అధినేత ఎలన్ మస్క్ చేసిన ట్వీట్‌ను సైతం రాహుల్ ట్యాగ్ చేశారు. ఈవీఎంల వినియోగంపై ఎలన్ మస్క్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసిన విషయం విదితమే. అమెరికా నియంత్రణలోని ప్యూర్టో రికోలో ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న నేపథ్యంలో మస్క్ పై వ్యాఖ్యలు చేశారు. ఎలన్ మస్క్ వ్యాఖ్యల నేపథ్యంలో ఈవీఎంల వినియోగంపై భారత్‌లో జోరుగా చర్చలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాహుల్ ఈవీఎంలపై ట్వీట్ చేశారు. భారత్‌లో ఈవీఎంల పనితీరుపై పలు ప్రతిపక్ష పార్టీలు ఎప్పటి నుంచో ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. వంద శాతం వీవీప్యాట్‌లను లెక్కించాలన్న డిమాండ్‌ను ఆ పార్టీలు చేస్తున్నా.. అది కార్యరూపం దాల్చటం లేదు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9949189066